

మెదడుకు మేత.. మేధస్సుకు పరీక్ష



# కరెంట్ మీటర్

**1** ఇండోనేషియాలో జరిగిన ఆసియా జూనియర్ చాంపియన్‌షిప్స్ పోటీల్లో బ్యాడ్మింటన్ ఆడుతూనే చైనాకు చెందిన పదిహేడేండ్ల ఆటగాడు మరణించాడు. అతను ఎవరు?

**2** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదుపరి చైర్మన్ పదవిని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి చేపట్టనున్నారు. ఆయన ఎవరు?

**3** కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) కొత్త చైర్మన్‌గా ఎవరు బాధ్యతలు చేపట్టారు?

**4** హిందూ మహాసముద్ర ద్వీపదేశం శ్రీలంకలో తమిళుల శాంతియుత జీవితం, న్యాయం, గౌరవం కోసం పోరాడిన నాయకుడు జూన్ 30న మరణించారు. ఆయన పేరేంటి?

**5** ఇటీవల భారత్, దక్షిణాఫ్రికా మహిళల క్రికెట్ జట్ల మధ్య టెస్ట్ మ్యాచ్ జరిగింది. ఈ ఏకైక మ్యాచ్‌లో భారత్ గెలిచింది. ఇందులో దక్షిణాఫ్రికా సారథి సెంచరీ చేసింది. దీంతో టీ20, వన్‌డే, టెస్టుల్లో సెంచరీ చేసిన మూడో క్రీడాకారిణిగా ఆమె రికార్డు సాధించింది. ఆమె ఎవరు?

**6** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్, ఆస్ట్రేలియాకు చెందిన స్పేస్ మెషిన్స్ కంపెనీతో అంతరిక్ష రంగంలో సహకారం కోసం ఒప్పందం చేసుకున్నది. దీనికి ఏమని పేరు పెట్టారు?

**7** కామన్‌వెల్త్ దేశాల కథల పోటీలో ముంబయికి చెందిన 26 ఏండ్ల సంజనా ఠాకూర్ మొదటి బహుమతి గెలుచుకున్నారు. సంజన రాసిన ఏ కథకు ఈ బహుమతి దక్కింది?

**8** బ్రిటన్, ఐర్లాండ్ దేశాలు లేదా కామన్‌వెల్త్ దేశాల్లో ఉంటూ సాహిత్యంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వాళ్లకు ఏటా పెన్ పింటర్ బహుమతి ప్రదానం చేస్తారు. నోబెల్ సాహిత్య పురస్కార విజేత హరాల్డ్ పింటర్ పేరుమీదుగా ప్రదానం చేసే ఈ పురస్కారం ఈ ఏడాది ఎవరికి ప్రకటించారు?

**9** సినీ గేయ రచయిత చంద్రబోస్ తన స్వగ్రామం చల్లగరిగలో ఓ గ్రంథాలయాన్ని నిర్మించారు. దానికి ఏమని పేరు పెట్టారు?

**10** క్రికెట్ పోటీల్లో అనుకోని అవాంతరాలు తలెత్తినప్పుడు మ్యాచ్ ఫలితాన్ని తేల్చే పద్ధతిని కనుగొన్న సాంఖ్యకశాస్త్ర నిపుణుడు ఒకరు ఇటీవల మరణించారు. ఆయన ఎవరు?





















## జవాబులు

1. ఝూంగ్ ఝిజీ
2. చల్లా శ్రీనివాసులు శెట్టి
3. 1988 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి రవి అగర్వాల్
4. ఆర్. సంబంధన్
5. లారా వొల్వార్డ్
6. స్పేస్ మైత్రి (మిషన్ ఫర్ ఆస్ట్రేలియా–ఇండియాస్ టెక్నాలజీ, రీసెర్చ్ అండ్ ఇన్నొవేషన్)
7. ఐశ్వర్యా రాయ్
8. అరుంధతి రాయ్
9. ఆస్కార్ గ్రంథాలయం
10. ఫ్రాంక్ డక్‌వర్త్